# నియమ నిబంధనలు

1. ఋుణ అభ్యర్థి / గ్రహీత సంస్థ యొక్క వివిధ రకముల పథకములను చదివి అర్థం చేసుకున్న పిమ్మటదాని ఆధారంగా ఋుణ అభ్యర్థి / గ్రహీత తాను కోరుకొన్న / ఎంచుకొన్న ఋుణ పథకం.................................... వడ్డీ ....................................
2. ఋుణ అభ్యర్థి / గ్రహీత తనఖా పెట్టిన బంగారములో ఎవైన రాళ్ళకు పొదగబడినచొ అట్టి రాళ్ళకు ఎటువంటి విలువ లేదని ఋుణగ్రహీతలు అంగీకరించవలెను. బంగారు ఆభరణములు / వస్తువులు ఖచ్చితముగా ఋుణ గ్రహీత యొక్క స్పష్టమైన ఆస్తి, ఇతర వ్యక్తికి ఎలాంటి అధికారము, టైటిల్ మరియు ఏవిధమైనటువంటి హక్కు లేదు
3. అప్లికేషన్‌లోని అన్ని నిర్దిష్ట / సమగ్ర వివరాలు నిజమైనవని మరియు సరైనవని మరియు ఏవిధమైన సమాచారము అణచివేయడం/ దాచి ఉంచలేదు. ఋుణ గ్రహీత ఈ విధముగా సంస్థకి తెలియచేయడం ఏమనగా ఋుణగ్రహీత పొందు పరచిన సమాచారములో ఎటువంటి అబద్ధపు మరియు తప్పుడు త్రోవ పట్టించే సమాచారము పొందుపరచలేదు. పైవాటికి ఏమైనా విరుద్ధంగా ఉన్నచో అట్టి వాటికి ఋుణ గ్రహీత మాత్రమే బాధ్యత వహించవలెను. సంస్థ అభీష్టానుసారం ఋుణ మొత్తాన్ని మంజూరు చేయవచ్చు, సంస్థ అప్లికేషన్ ప్రకారం (ఋుణం) ప్రయోజనం (లు) కోసం పరిగణించవచ్చు.
4. **ఎప్పుటికప్పుడు సంస్థ పాన్ టికెట్ ఆధారంగా ఇన్సిడెంటల్ చార్జీలు మరియు వడ్డీ చెల్లించవలెను. ప్రతీ నెల వడ్డీ కట్టనిచో సంబధిత పథకాలయందు చక్రవడ్డీ లెక్కించబడును. సంవత్సరమునకు 365 రోజుల చొప్పున చెల్లించవలసియున్న బాకీపైన మాత్రమే వడ్డీ విధించబడును. ఒకవేళ తీసుకున్న ఋుణం తిరిగి సకాలంలో వడ్డీతో సహ చెల్లించనిచో పాన్ టికెట్ లో తెలిపిన విధముగా సంవత్సరానికి 3% చొప్పున అపరాధ వడ్డీ విధించబడును. తీసుకున్న తేది నుండి ఋుణం ముగించే తేదీ వరకు రెండు తేదీలు కలుపుకొని వడ్డీ చెల్లించవలెను.**
5. ఆభరణము యొక్క బరువు, బంగారము యొక్క స్వచ్ఛత మరియు సరిదిద్దబడిన మార్కెట్ ధరల ఆధారంగా ఋుణం ఉంటుంది
6. సంస్థ బంగారమును ప్రాధమిక పరిశీలన మాత్రమే జరుపుతుంది మరియు ఒకవేళ సంస్థకి అవసరమైనచో బంగారము యొక్క నాణ్యత / బరువుని అంతర్గతంగా లేదా నిపుణులచేత పరిశీలన చేయించుకునే హక్కు ఉంది. సంస్థ సొంత అభిష్టానుసారం దీనికి సంబంధించిన వ్యయము మరియు ఖర్చులను ఋుణ గ్రస్తులకు వేయవచ్చు. సంస్థ తన అభిష్టానుసారం ప్యాకెట్‌ను ఋుణం కాలపరిమితిలో ఎప్పుడైనా తెరవడానికి, మొత్తాన్ని కరిగించుటకు లేదా సగభాగాన్ని కరిగించడానికి హక్కు ఉంది.
7. ఏది ఏమైనప్పుటికి ఋుణ అభ్యర్థి / ఋుణ గ్రహీత తప్పనిసరిగా బకాయిలను / వడ్డీతో సహ అసలు మరియు ఇతర చార్జీలు అడిగిన వెంటనే చెల్లించవలెను. ఒకవేళ సంస్థ అంతర్గతంగా లేదా నిపుణులు చేసిన పరిశీలన తరువాత పూర్తిగా లేదా కొంత భాగం బంగారం యొక్క నాణ్యత, బరువు ముందుగా పొందుపరచిన విధంగా లేనప్పుడు లేదా బంగారం మీద ఋుణ గ్రస్తునికి హక్కులేదని తెలిసినచో లేదా ఇతర వ్యక్తులు ఆరోపణ చేసినప్పుడు ప్రాధమిక పరిశీలన ప్రకారము ఇచ్చిన ధృవపత్రములో ఖచ్చితమైన బంగారం గ్రాములను 22 క్యారెట్ బంగారముగా అనువదించినది కేవలము ప్రాధమిక పరిశీలనలో ఋుణము మంజూరు చేసినప్పుడు ధృవీకరించినది మరియు దానిని తాత్కలికంగా ఇచ్చినదిగా మరియు ఆఖరిది కాదని భావించాలి.
8. పాన్ టికెట్‌లో తెలిపిన విధంగా డిస్‌బర్స్‌మెంట్ తేది నుండి గడువు కాలము లోపల ఋుణం తో పాటు వడ్డీ ని కలిపి ఋుణ అభ్యర్థి / గ్రహీత చెల్లించవలెను. ఏది ఏమైనప్పుటికి ఋుణ అభ్యర్థి / ఋుణ గ్రహీత తన ఋుణాన్ని ముందుగానే చెల్లించవచ్చు దీనిని మూల ఋుణంతో పాటు వడ్డీ మరియు చార్జీలతో గడువు లోగ చెల్లించవచ్చు. ఋుణ అభ్యర్థి / ఋుణ గ్రహీత వంతుల వారీగా మూల ధనం లేదా వడ్డీ ఏ సమయం లో నైన చెల్లించవచ్చు ముందు చెల్లింపుల ఛార్జీలు ఏమైనా ఉన్నచో పాన్ టికెట్ లో పేర్కొనబడతాయి. ఏది ఏమైనప్పటికి ఇందులో తెలిపిన విధంగా సంస్థ సొంత అభిష్టానుసారం ఏ సమయం లోనైనా, పూర్తిగా చెల్లించవలసినదిగా ఎటువంటి ముందస్తు సమాచారం, కారణం లేకుండా డిమాండ్ చేయు హక్కు కలిగి ఉంటుంది.
9. సంస్థ నుంచి ఎప్పుటికప్పుడు నిర్ణయించబడే పోస్టల్ ఛార్జీలు సంస్థగత నిర్ణయానుసారం వారి వారి ఖాతాల ద్వారా రికవరీ చేయబడును.
10. **వడ్డీతో సహా ఋుణం తిరిగి చెల్లింపు గడువు కాలం లోపల (పాన్ టికెట్ లో తెలిపిన విధంగా) చేయనిచో లేదా సంస్థ నిర్ధేశించిన కాలం లోపల చేయనిచో, సంస్థకి ఆ బంగారాన్ని ఋుణ అభ్యర్థి / గ్రహీత ల రిస్క్ మరియు ఖర్చులతో అమ్మడానికి లేదా వేలం వేయడానికి హక్కు ఉంటుంది. ఋుణ అభ్యర్థి / గ్రహీత అమె / అతని అవిచ్ఛిన్నమైన స్వేచ్ఛా కాంక్షతో సంస్థకి ఇవ్వబడిన అధికారంతో బహిరంగ వేలానికి రెండు వారాల ముందు నోటీసు ద్వారా ఋుణ అభ్యర్థి / గ్రహీత, కు అమ్మకానికి సంబంధించిన విధానాలను వాటితో పాటు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు తాము పొందుపరచిన చిరునామాకి పంపించబడును. వేలం ద్వారా వచ్చిన సొమ్ము బాకీ పోను ఇంకను మిగిలినచో అట్టి మిగులు సొమ్మును ఋుణ అభ్యర్థి / గ్రహీత సొంతంగా గాని ఇతరులతో సంయుక్తంగా గాని అదే శాఖలో గాని ఇతర శాఖల యందు గాని గడువు దాటిన ఇతర బాకీలు ఉన్నచో వాటికి జమచేయబడును. అప్పటికి మిగిలిన సొమ్మును 30 రోజులలోగా ఋుణ అభ్యర్థి / గ్రహీతకు చెల్లించబడును ఒక వేళ వేలంలో వచ్చిన సొమ్ము బాకీని పూర్తిగా చెల్లించుటకు సరిపడనట్లయితే చట్ట ప్రకారం విధి విధానాలను అనుసరించి ఋుణ అభ్యర్థి / గ్రహీత నుండి వసూలు చేయుటకు సంస్థకు అధికారం కలదు.**
11. ఏది ఏమైనప్పటికీ ఏ సమయంలోనైనా బంగారం అమ్మగా వచ్చిన పైకం ఈ ఖాతా యొక్క కాని లేక ఇతర ఖాతాల యొక్క కాని, ఈ శాఖ నందు కాని, లేక ఏ ఇతర శాఖలయందు కాని ఋుణ అభ్యర్థి / గ్రహీత తీసుకున్న ఋుణానికి సంబంధించిన మూలధనం, వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపిన మొత్తం కన్న తక్కువైనట్లుగా సంస్థ కనుక నమ్మినచో, లేదా సంస్థ యొక్క హక్కులకు భంగం కలుగునని నమ్మినచో, గడువుతేది లోపుగానైనా, దాని యొక్క పూర్తి అభీష్టానుసారం రిజిస్టర్ నోటీసు పంపిన పిదప, బహిరంగ వేలం ద్వారా బంగారమును అమ్ముటకు సంస్థకు హక్కు కలదు.
12. నియంత్రణ అధికారిచే చెప్పబడిన విధానమును అనుసరించి పూర్తిగా లేక పాక్షికముగా చెల్లించబడని బాకీలకు సంబంధించిన బంగారమును బహిరంగ వేలం ద్వారా (రిజిస్టర్ నోటీసు / ఈ మెయిల్ / కొరియర్ / ఎస్.ఎం.ఎస్ / టెలిఫోన్ / వ్యక్తిగత సమాచారం ద్వారా తెలియపరచిన పిదప) సంస్థకు అమ్ముటకు హక్కు కలదని ఋుణ అభ్యర్థి / గ్రహీతకు తెలియునట్లు భావింపబడును. అట్టి బహిరంగ వేలం నకు ముందుగానే తెలుపబడిన తేదిన గాని అంతకన్నా ముందేగాని జరుపుటకు సంస్థకు హక్కు కలదు ఇటువంటి ఖాతాల జాబితాను వేలం జరుపు స్థలం మరియు వేళలను శాఖల యందు నోటీసు బోర్డుల పైన మరియు సంస్థ యొక్క వెబ్ సైట్ నందు ప్రదర్శించబడును ఈ విషయంలో నియంత్రణ అధికారిచే జారిచేయబడ్డ ఆదేశాలను అనుసరించబడును.
13. ఏదైన కారణముల వలన తాకట్టు పెట్టబడిన బంగారము దొంగిలించబడినచో లేదా సంస్థ యందు లేకున్నచో సంస్థ నుండి అట్టి ఋుణ అభ్యర్థి / గ్రహీత లకు దరఖాస్తులోకాని, పాన్ టికెట్‌లోకాని, పేర్కొనబడిన బరువుకు సమానముగా లేదా సమాన విలువ కాని కలిగిన ఆభరణములు ఇవ్వబడును.
14. ఒక ఋుణం కొరకు తాకట్టు పెట్టబడిన బంగారము పై అదే ఋుణ అభ్యర్థి / గ్రహీతకు గల ఇతర గడువు దాటిన బాకీల చెల్లింపుకుగాను వాడుటకు సంస్థకు అధికారం కలదు. కాని అటువంటి సమయమునందు ఋుణ అభ్యర్థి / గ్రహీతకు ఇట్టి విషయమును ఈ మెయిల్ / టెలిఫోన్ / ఎస్.ఎం.ఎస్ ఇతర సాధనాల ద్వారా తెలుపబడును.
15. పాన్ టికెట్ నందు చెప్పబడిన వడ్డీ రేట్లను మరియు ఛార్జీలను ఎప్పడైన పెంచుటకు మార్చుటకు సంస్థకు హక్కు కలదు. ఋుణ అభ్యర్థి / గ్రహీతలకు అట్టి మార్పులు తెలియచేయబడును. ఒక వేళా ఋుణ అభ్యర్థి / గ్రహీత అట్టి మార్పులకు సమ్మతించని యెడల నోటీసు అందిన ఏడు రోజుల లోగా ఖాతాను పూర్తిగా చెల్లించవలెను.
16. ఋుణ అభ్యర్థి / గ్రహీతల ఖాతాలను బ్యాంకుల నుండి గాని ఇతర ఆర్థిక సంస్థల నుండి గాని అప్పు కొరకు న్యాయపరమైన చర్యల కొరకు సంస్థకు ఇతరులకు మార్పిడిగాని అసైన్ గాని సెక్యూరిటైజ్ చేయుటకు పూర్తి అధికారం కలదు.
17. సంస్థ నుండి ఋుణ అభ్యర్థి / గ్రహీతకు చేయు అన్ని సమాచారముల కొరకు మొట్ట మొదట దరఖాస్తు చిరునామాకే పంపబడును. అట్టి చిరునామాలో మార్పును ఋుణ అభ్యర్థి / గ్రహీత సంస్థకు లిఖిత పూర్వముగా తెలియచేసి రసీదు పొందవలెను. సంస్థ ద్వారా ఇట్టి చిరునామాకు పంపబడిన అన్ని సమాచారములు ఋుణ అభ్యర్థి / గ్రహీతకు అందినట్లు భావింపబడును అదే విధముగా ఋుణ అభ్యర్థి / గ్రహీతలు తమ టెలిఫోన్ సెల్ ఫోన్ నెంబరులలో జరుగు మార్పులను సంస్థకు తెలియచేయవలెను మరియు ఋుణ అభ్యర్థి / గ్రహీతలకు పంపబడు సందేశములకు వారి అంగీకారమును సంస్థ పొందియున్నది. మరియు ఖాతాల లావాదేవీల గురించి సంస్థ చేయు సందేశాలకు ఋుణ అభ్యర్థి / గ్రహీత నుండి పూర్తి అధికారమున్నట్లు భావింపబడును. ఋుణ అభ్యర్థి / గ్రహీతలతో జరుగు సంభాషణలను సంస్థ మున్ముందు అవసరాల కొరకు రికార్డు చేసుకొను హక్కు కలదు.
18. ఋుణ అభ్యర్థి / గ్రహీతలు తమ వద్ద ఉండవలసిన పాన్ టికెట్‌ను పొగొట్టుకొన్నను, అందచేయలేకున్నను కొన్ని షరతుల ప్రకారం గా అపరాధపు రుసుము చెల్లించి తాకట్టు పెట్టిన బంగారం ను విడిపించుకొనుటకు అవకాశం కలదు.
19. అ) బంగారము పై ఋుణం దరఖాస్తు కొరకు, మంజూరు కొరకు మరియు తిరిగి చెల్లించుట కొరకు.
    ఆ) బాకీని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా వసూలు చేయుటకు.
    ఇ) బంగారము భద్రత కొరకు.
    ఈ) ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్ను గాని, డ్యూటి కొరకు గాని
    సంస్థచే చేయబడ్డ అన్ని ఖర్చులను ఋుణ అభ్యర్థి / గ్రహీత నుండి వసూలు చేయుటకు సంస్థ ఋుణ అభ్యర్థి / గ్రహీత నుండి అంగీకారం కలిగి ఉన్నది. ఒక వేళ సంస్థ, పైన చెప్పబడిన ఖర్చులను కట్టవలసి వచ్చినచో అవి కూడా ఋుణ అభ్యర్థి / గ్రహీత యే కట్టవలెను.
20. **ఋుణ అభ్యర్థి / గ్రహీత ఏ ఇతర వివరణ కొరకు లేదా ఫిర్యాదు కొరకు ఖాతాదారుల సేవ కొరకు ఫోన్ నెం–0866 2484034 ని సంప్రదించవచ్చును. లేదా పోస్ట్ ద్వారా కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్ డోర్ నెం.47–7–31, జమ్మిచెట్టు సెంటర్, మొగల్‌రాజ్‌పురం, విజయవాడ – 520010.**
21. అన్ని ఋుణములకు సంబంధించిన వ్యాజ్యాలు, భేదాలు మరియు వాదనలు రేపడం వంటి విషయాలు ఆర్బిట్రేషన్ మరియు కన్సీలియెశన్ చట్టం 1996 ద్వారా పరిష్కరించబడును. లేదా ఏదైనా చట్టపరమైన సవరణలు అవసరమైతే సంస్థ నియమితుడైన సోల్ ఆర్బిట్రేటర్ ద్వారా పరిష్కరించబడును. సోల్ ఆర్బిట్రేటర్ ద్వారా ఇవ్వబడిన అవార్డు సంస్థ మరియు ఋుణ అభ్యర్థి / గ్రహీతలకు వర్తించును.

నేను పై నియమ నిబంధనలను చదివి పూర్తిగా అర్థంచేసుకున్నాను లేదా అర్థమయ్యే భాషలో చెప్పబడిన పిమ్మట పై నియమ నిబంధనలను పూర్తిగా అర్థం చేసుకున్నాను. పైన ఇవ్వబడిన నియమ నిబంధనలను అంగీకరించడమైనది. ఋుణ అభ్యర్థి / గ్రహీత సంతకము

ఋుణ అభ్యర్థి/గ్రహీత సంతకము

..........................................................................................................................................

# కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్

ఋణ అప్లీకేషన్ నంబర్.....................................................
కష్టమర్ ఐడి నంబర్.........................................................

పేరు ..................................................
పుట్టిన తేది ..................................................
వయస్సు ..................................................

శాఖా మేనేజర్ గారికి,

కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్ (సంస్థ) ....................................................శాఖ

అయ్యా / అమ్మ,
నేను మిమ్ములను రూ .............................. (రూపాయలు ..................................................) ఋణం / అడ్వాన్స్‌గా మంజూరు చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాను. ఇందుకు గాను నా యొక్క బంగారమును ......... గ్రాములు (స్థూల బరువు) తాకట్టుగా పెట్టుచున్నాను.
వివరాలు క్రింద నమోదు చేయడముతో పాటు నియమ నిబంధనలకు అనుగుణంగా డిమాండ్ ప్రామిసరి నోట్‌ను దిగువున పొందపరచుచున్నాను.

| బంగారు ఆభరణములు / వస్తువుల వివరములు | స్థూల బరువు (గ్రా) | రాళ్ళ బరువు (గ్రా) | నికర బరువు (గ్రా) |
|---|---|---|---|
| | | | |

| | | |
|---|---|---|
| పేరు | | లింగము : పు / స్త్రీ |
| వృత్తి | | |
| తండ్రి/తల్లి / భర్త పేరు | | |
| ఇంటి నెం. బ్లాకు నెం. | | వార్డు నెంబరు |
| ఇల్లు / అపార్టుమెంటు పేరు | | |
| రోడ్డు / వీధి | | |
| ప్రముఖ ప్రదేశం గుర్తు | | |
| ఫోస్ట్ ఆఫీసు | | పిన్ |
| మండలం | | |
| జిల్లా | | రాష్ట్రం |
| ల్యాండ్ లైన్ నెంబరు | | మొబైల్ నంబర్ 1 |
| ఈ మెయిల్ ఐడి | | మొబైల్ నంబర్ 2 |

ఫోటో గుర్తింపు కార్డు మరియు అడ్రస్ ఋజువులు (కే వై సి) నకలు కాపీలు ఋణ గ్రస్థుని సంతకముతో సహా సమర్పిస్తూ అసలు పత్రములు చూపించవలెను.
ఇతర పత్రములు
ఋణ ఉద్దేశ్యము

స్థలము :.............................................
తేదీ :.............................................

ఋణ అభ్యర్థి పేరు & సంతకము

నేను కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్ ............................................................ శాఖ వారికి లేక వారు నిర్ధేశించిన వారికి అడిగిన వెంటనే సంవత్సరమునకు ........... % వడ్డీ చొప్పున నేను పొందిన ఋణము మొత్తము రూ॥లు .................................................. అక్షరాల రూ ॥ ..................................................................... లను తిరిగి చెల్లించుటకు బద్దులమై ఉన్నాను.

ఋణ గ్రహీత సంతకము

రెవిన్యూ స్టాంపు
(సంతకము)

ఋణ గ్రహీత సంతకము

రశీదు

శ్రీ / శ్రీమతి ............................................................................ ద్వారా స్వీకరించబడిన ఋణ అప్లీకేషన్ నంబర్ .................................................... రుణం రూ॥ .................................................
తేదీ .......................................................... రుణం మంజూరు చేసితిమి ...........................................................

కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్

అధికారి సంతకము